01ATP21F_01ATP21F.qxd 21-12-2025 PM 11:36 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 22 డిసెంబర్ 2025 పేజీలు : 04

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలు

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ , జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీ , పోలియో చుక్కలు వేస్తున్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

పోలియో రహిత రాష్ట్రం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నేడు ఆదివారం పోలియో దినం సందర్భంగా పకడ్బందీగా పోలియో చుక్కల కార్యక్రమ నిర్వహణ ఆదేశాల నేపథ్యంలో జిల్లాలోని 0 5 సం.ల లోపు పిల్లలు అందరికీ తల్లిదండ్రులు పోలియో చుక్కలు నేడు విధిగా వేయించి పోలియో రహిత సమాజం నిర్మిద్దామని అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ మరియు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంయుక్తంగా పిలుపునిచ్చారు.ఆదివారం పల్స్ పోలియో దినం నిర్వహణలో భాగంగా అనంతపురం నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న నెహ్రూ పురపాలక ప్రాథమికోన్నత పాఠశాల నందు పలువురు 0 5 సం.లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఈ.బీ దేవి, మునిసిపల్ కమిషనర్ బాలస్వామి, జిల్లా పల్స్ పోలియో ప్రోగ్రాం రాష్ట్ర పరిశీలకులు హేమంత్ కుమార్, డిఐఓ శశిభూషణ రెడ్డి, డిసిఓ మరియు ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, తదితరులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈరోజు పల్స్ పోలియో దినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం డిసెంబర్ 21వ తేదీన పసిబిడ్డలకు సున్నా నెలల నుండి 5 ఏళ్ల లోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయడం ద్వారా వారిని పోలియో మహమ్మారి బారిన పడకుండా కాపాడేందుకు కృషి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు అందరూ ఈ రోజు సాయంత్రంలోపు వారి 05 సం.లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం నిర్మిద్దామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా వైద్యాధికారులు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అందరూ ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారని అన్నారు. ఒకవేళ ఈరోజు ఏదేని కారణం చేతనైనా ఎవరైనా పిల్లలు మిగిలిపోతే, రాబోయే రెండు రోజుల్లో 22 మరియు 23 తేదీల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేస్తారని అన్నారు. ఈ ముఖ్యమైన విషయాన్ని ప్రతిఇంటికీ చేరవేయాలని, మీడియా విస్తృత ప్రచారం చేయాలని కోరారు. జిల్లాలో సుమారు 2,84,774 మంది చిన్నారులు (05 సంవత్సరాల మధ్య) ఉన్నారని, జిల్లాలోని 31 మండలాల పరిధిలో 51 పిహెచ్సిలు, 25 యూపీహెచ్సీలు, 6 పిపియూనిట్లు కలుపుకుని మొత్తం 82 యూనిట్లలో, గ్రామీణ ప్రాంతాల్లో 1,451, అర్బన్ ప్రాంతాల్లో 334 కలుపుకొని మొత్తం 1,785 పోలింగ్ బూత్ లలో పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణతో 5,247 మంది సిబ్బందిని నియమించి బూత్ యాక్టివిటీని డిసెంబర్ 21న నేడు నిర్వహిస్తున్న విషయం, ట్రాన్సిట్ ప్రాంతాలు బస్ స్టేషన్ల, రైల్వే స్టేషన్ల నందు 58 బృందాలు, మొబైల్ టీంలు 68 ఏర్పాటు చేయడం విదితమే.ఈ కార్యక్రమంలో హెచ్ఈఈఓ త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఇఈ గంగాధర్, వెంకటేష్, వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ డిఎస్వి రాజు, కిరణ్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాలతో శాశ్వత పరిష్కారం చూపుతాం

- వరద నీరు ప్రాజెక్ట్‌కు చేరింది ఆయ కట్టు రైతులు కన్నీరు తుడిచింది - బిటిపి కుడి, ఎడమ కాలువలకు సాగునీటి విడుదల

భైరవానితిప్ప ప్రాజెక్టు నుండి ఆయాకట్టుకు సాగునీరు విడుదల చేస్తున్న పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు తదితరుల దృశ్యాలు

గుమ్మఘట్ట డిసెంబర్ 21 ప్రభాత వార్త

జీడిపల్లి నుంచి కృష్ణా జలాలను తీసుకొచ్చి భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. భైరవాణి తిప్ప కుడి, ఎడమ కాలువలకు ఆదివారం వారు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... వెనకబడ్డ ప్రాంతాలకు నీటిని తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రూ.3వేల కోట్ల తో ఏడాదిలోనే హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు పూర్తి చేశారని వెల్లడించారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందన్నారు. రైతులు అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వాడుకొని మంచి దిగుబడులు సాధించాలనీ సూచించారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్బుగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పానికి అనుగుణంగా సూక్ష్మ నీటి సాగు వినియోగాన్ని రైతులు అలవర్చుకొని తక్కువ నీటితో పండ్ల తోటలను విస్తృతంగా సాగు చేయాలన్నారు. గుమ్మగట్ట మండల పరిధిలోని భైరవానితిప్ప ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలతో ఈ రోజు నీటిని విడుదల చేయడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సంవత్సరం కర్ణాటక రాష్ట్రంలో భారీగా కురిసిన వర్షాల వల్ల రిజర్వాయర్ సామర్థం రెండు టీఎంసీలు ఉంటే ఈ డ్యాంకు ఈసారి 5 టిఎంసిల నీరు వచ్చిందన్నారు. మూడు టీఎంసీల నీటిని కిందకు వదులుకోవాల్సి వచ్చినప్పటికీ కొంత నీటిని చెరువులకు ఇవ్వాలని చెపితే అధికారులు ఆ విధంగా చేశారన్నారు. ఎడమ కాలవ కింద 8000, కుడికాలువ కింద 4000 ఎకరాలు కలిపి 12 వేల ఎకరాల ఆయకట్టు ఉండగ,,. రైతులు ఆయకట్టుదారులు కలసి చర్చించి ఈ సంవత్సరం 5102 ఎకరాలకు నీరు ఇవ్వడం వీలవుతుందని నిర్ధారించి అందుకు ఏర్పాట్లు చేశారన్నారు. రబీలో 5వేల ఎకరాలలో రైతులు పంటలు పండించడం ఒక మంచి అవకాశం గా భావిస్తున్నామన్నారు. దశాబ్దాల కాలంగా ఆయకట్టుదారుల అవసరాలు తీర్చలేని నిస్సహాయ స్థితికి చేరుకున్న భైరవానితిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాలు తీసుకురావడానికి 2018లో సి ఎం రూ.968కోట్లు నిధులు మంజూరు చేశారనీ గుర్తు చేశారు. అప్పట్లోనే పనులు ప్రారంభించి దాదాపు 30 పూర్తయ్యాక... వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పనులు పూర్తిగా ఆగిపోయాయన్నారు. తనతో పాటు కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ పాలుమార్లు ముఖ్యమంత్రిని కలసి ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లాలని విన్నవించామన్నారు. మా అభ్యర్థన మేరకు ఆయన అంగీకరించి ఈ పనిని తిరిగి ప్రారంభింప చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఈ టర్ములో కృష్ణా జలాలను భైరవానితిప్ప ప్రాజెక్టుకు తీసుకువచ్చి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారాన్నీ చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాలువ సన్నన్న, మాజీ మండల కన్వీనర్ కురుబ గిరిమల్లప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి, వైస్ చైర్మన్ దానవేంద్ర, సర్పంచ్ నాగరాజు, సదాశివ కలుగోడు నాగరాజు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్ని కృష్ణ,తలారి లావాణ్య,తదితరులు పాల్గొన్నారు.

వాడ వాడలా జగన్ జన్మదిన వేడుకలు

- కళ్యాణదుర్గం వైసీపీ కార్యాలయంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం. - జనంలో జగన్కు తగ్గని ఆదరణ సమన్వయకర్త తలారి రంగయ్య

వైసీపీ కార్యాలయంలో జగన్ జన్మదిన కేకును కట్ చేస్తున్న తలారి రంగయ్య వైసీపీ నాయకులు , జగన్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం డిసెంబర్ 21 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రాలలోనే కాకుండా గ్రామాలలో కూడా ఉదయం నుండి రాత్రి దాకా సందడిగా జరుపుకోవడం విశేషం. కళ్యాణ్ దుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య జన్మదిన వేడుకలలో బిజీబిజీగా గడపడం గమనార్హం. గ్రామాలలో రాత్రి అయిన బాణసంచా కాలుస్తూ జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ సందడిగా వేడుకలు జరుపుకోవడం విశేషం. బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి గ్రామంలో భారీ కేక్ కట్ చేసి అభిమానాన్ని చాటుకున్నారు. కళ్యాణదుర్గం వైసీపీ కార్యాలయంలో కార్యకర్తల నడుమ భారీ కేకను కట్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పార్టీ కార్యకర్తలు నాయకులు యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్త దానం చేశారు. రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన బ్లడ్ బ్యాగులను స్థానిక ఆర్డిటి ఆసుపత్రికి అప్పగించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త తలారి రంగయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాల సారథిగా ప్రజల గుండెలలో నిలిచిన జగన్మోహన్ రెడ్డికి ఆదరణ తగ్గలేదని అన్నారు.

కూటమి ప్రభుత్వం అభివృద్ధిని పక్కనపెట్టి అప్పుల పాలన సాగిస్తోందని ఎద్దేవా చేశారు. రానున్న రోజులలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడానికి జనం ఉత్సాహమే కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు మహిళా నాయకులు వైసిపి అనుబంధ సంస్థ నాయకులు పెద్ద ఎత్తున తల్లి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ఎప్పుడూ ప్రజా పక్షమే..

- అనంత వెంకటరామిరెడ్డి - ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

- పలు కార్యక్రమాలు చేపట్టిన పార్టీ శ్రేణులు

వైసీపీ జిల్లా కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న అనంత వెంకటరామిరెడ్డి , బిసి రమేష్‌గౌడ్ ఏర్పాటు చేసిన వైద్య పరికరాలను సూపరింటెండెంట్‌కు అందిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా పక్షంగానే ఉంటుందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొ న్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షులు వైఎస్. జగన్‌మో హన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, జిల్లా పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మె ల్సీ మంగమ్మ, మేయర్ మహమ్మద్ వసీం, మాజీ మంత్రి సాకే శైలజా నాథ్‌లతో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధిని ప్రజల గుమ్మం ముంగిటకే తీసుకొ చ్చిన ఘనత వైఎస్.జగన్‌కే దక్కిందన్నారు. గతంలో పనులు కావాలంటే ప్రజలు కార్యాల యాల చుట్టూ తిరగాల్సి ఉండేదని, ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్ బాధ్యతలు చేపట్టిన వెం టనే వాలెంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమాన్ని తీసుకెళ్లారని గుర్తు చేశారు. వైఎస్.జగన్‌చేసిన అభివృద్ధి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉందన్నారు. అయితే కూటమి నేతలు ఆచరణకు సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారం లోకి వచ్చారన్నారు. 18 నెలల కూటమి పాలనలోనే ప్రజల ంతా జగన్ ఉంటేనే బాగుండే దంటూ స్వచ్ఛందంగా తెలియజేస్తున్నాం´న్నారు. అదే విధంగా వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరి ంచుకుని అనంతపురం నగరంలో వైఎస్ఆర్‌సిపి నేతలు పెద్ద ఎత్తున కార్యక్ర మాలను నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అనంత వెంకటరా మిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వైసిపి బిసి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో వైద్య పరికరాలను సూపరిం టెండెంట్ మల్లీశ్వరి, ఆర్ఎంఒ డాక్టర్ హేమ లతలకు అందజేశారు. 34వ డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్ ఉమాదేవి తనయుడు, వైసిపి యువనాయ కుడు నిహార్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. మారుతి నగర్ లోని వృద్ధాశ్రమ ంలో వైసిపి నాయకులు వసికేరి భరత్ ఆధ్వర్యంలో వృద్ధ లకు దుస్తుల పంపిణీ చేపట్టారు. నారాయణపురం పంచాయితీ పరిధి లోని తపోవనం సర్కిల్‌లో వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మధనన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్‌ను చేపట్టారు. రాజీవ్ కాలనీ పార్క్ సమీపంలోని వృద్ధాశ్రమంలో వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లెల వేణు ఆధ్వర్యంలో వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. రాజీవ్ కాలనీ పంచాయితీ కార్యాలయం వద్ద వైసిపి నగర సంయుక్త కార్యదర్శి రహీం, వైసిపి నాయకులు శ్రీరాములు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి అన్నదానం చేపట్టారు. అదే విధంగా 47వ డివిజన్‌లో వైసిపి యువజన విభాగం నగర ఉపాధ్యక్షులు వినిత్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేపట్టారు. రంగస్వామి నగర్‌లోని స్పందన ఆశ్రమంలో వైసిపి సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి ఆధ్వర్యంలోల బుద్ధి మాంధ్యం పిల్లల మధ్య కేక్ కటింగ్ చేసి అన్నదానం చేపట్టారు. అదే విధంగా వైసిపి మేదావులల ఫోరం ఆధ్వర్యంలో కమలానగర్‌లోని నిరాశ్ర యుల వృద్ధాశ్రమ ంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా సాయినగర్‌లో వైసిపి నాయకుడు అనుదీప్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి అన్న దానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు వైసిపి జిల్లా అధ్యక్షులు అనం త వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్ద ఎత్తున వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలను నిర్వహిం చడంతోపాటు కేక్ కటింగ్ చేపట్టిన పార్టీ నతేలను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. అధ్యక్షులు ఈ సందర్భంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి జన్మదిన శుభ్రాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులుగా ఎంఎస్.రాజు

- ప్రధాన కార్యదర్శిగా వడ్డే హనుమప్ప

అనంతపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

ఎంఎస్.రాజు

హనుమప్ప

శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షులుగా మడకశిర శాసనసభ్యులు ఎంఎస్.రాజు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పరిగికి చెందిన వడ్డే హనుమప్పను నియమిస్తూ ఆ పార్టీ అధిష్టాన వర్గం అధికారికంగా ప్రకటించింది. గత కొద్దిరోజులుగా టిడిపి జిల్లా అధ్యక్షులుగా ఎంఎస్.రాజు పేరు బలంగా ప్రచారంలోకి వచ్చింది. అధ్యక్ష పదవి తమకు కావాలని ఎవరు గట్టిగా అడగక పోవడం ఒక ఎత్తు అయితే.. పార్టీలో చురుకైన నాయకునిగా ఉన్న ఎమ్మెలే య ఎంఎస్‌రాజు నియామకం పట్ల పార్టీ అధిష్టాన వర్గం సుముఖత వ్యక్తం చేయడంతో ఎంఎస్.రాజు పేరు ఖరారైంది. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టిడిపి ఎస్సీ, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎంఎస్.రాజు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి అప్పట్లో జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ టీడీపీ బలోపేతానికి గట్టిగా ప్రయత్నించాడనే అభిప్రాయం పార్టీలో ఉంది. పలువురు మాదిగ దండోరా నాయకులు కూడా ఎంఎస్.రాజుకు మద్దతుగా నిలిచారని అభిప్రాయం ఉంది. ఈ నేపథ్యంలో ఎవరు ఊహించని విధంగా శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర అసెంబ్లీ టిడిసి టికెట్టు రావడం తక్కువ ఓట్ల మెజార్టీతో గెలవడం జరిగింది. దీంతో ఎంఎస్.రాజు భవిష్యత్తు టర్నింగ్ పాయింట్‌గా మారింది. మడకశిర ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎంఎస్.రాజుకు టిటిడి ట్రస్టు బోర్డు మెంబర్ కూడా అయ్యారు. ప్రస్తుతం సామాజిక సమీకరణలు కూడా పరిగణలోకి తీసుకుని శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షునిగా ఎంఎస్.రాజును పార్టీ అధిష్టాన వర్గం ని య్ం చి ం చ డ్ం చర్చనీయాంశంగా మారింది. పార్టీలో అందరు ఎమ్మెల్యేలను కలుపుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన బాధ్యత ఎంఎస్.రాజుపై పడింది. శ్రీ సత్యసాయి జిల్లాలో సీనియర్ నేతలను, సీనియర్ ఎమ్మెల్యేలను కలుపుకుని పార్టీ కార్యక్రమాలు ఏ విధంగా ముందుకు తీసుకెళ్తాడో అన్నది వేచి చూడాల్సిందే. అదే విధంగా శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శిగా వడ్డే హనుమప్ప నియామకం కొత్తగా తెరపైకి వచ్చింది. గతంలో శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షునిగా ఉన్న అంజినప్పను వడ్డే సామాజిక వర్గం కావడంతో అదే సామాజిక వర్గానికి చెందిన హనుమప్పకు ప్రస్తుతం స్థానం కల్ పించినట్లైంది. వడ్డే అంజినప్పకు మళ్లీ టిడిపి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రతిపాదించాడని గతంలో ప్రచారం జరిగింది. అయితే ప్రస్తుతం పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలానికి చెందిన వడ్డే హనుమప్పను టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం చర్చనీయాంశమైంది. గతంలో హిందూపురం ఎంపి బికె.పార్థసారథి వర్గంలో ఉన్న హనుమప్ప ప్రస్తుతం మంత్రి సవితమ్మ వర్గంలో ఉన్నట్లు తెలియవచ్చింది. వడ్డె హనుమప్పపై స్థానికంగా పలు ఆరోపణలు ఉన్నప్పటికీ పదవిలో నియమించడం ఆ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.

గుండుమల తిప్పేస్వామికి పదవి వరించేదెన్నడో..

టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ఇటు పార్టీ పదవులు కానీ అటు నామినేటెడ్ పదవుల్లో కాని నియమించక పోవడం మడకశిర ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. మడకశిర ప్రాంతంలో పట్టున్న నాయకుడిగా గుండుమల తిప్పేస్వామికి పేరుంది. రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ పదవుల్లో కూటమి ప్రభుత్వం నియమిస్తుందని గుండుమల తిప్పేస్వామి వర్గీయులు ఆశిస్తూ వచ్చారు. అయితే ఆ ఆశలు నెరవేరలేదు. అదే విధంగా అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్షులుగా ఉన్న మొన్నటి వరకు ఉన్న యాదవ్‌కు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో శ్రీ సత్యసాయిజిల్లా టిడిపి అధ్యక్షునిగా మొన్నటి వరకు వడ్డె అంజినప్పకు ఎలాంటి నామినేటెడ్ పదవి ఇవ్వలేదని ఆ ప్రాంతంలో విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంలో పార్టీ రాష్ట్ర శాఖ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

అనంతపురం టిడిపిలో ఊహించని పరిణామం

- టిడిపి జిల్లా అధ్యక్షునిగా పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్‌చౌదరి నియామకం

- జిల్లా అధ్యక్ష పదవి వద్దని నిరాకరించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

అనంతపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

నిన్న మొన్నటి వరకు అనంతపురం జిల్లా అధ్యక్ష బాధ్యతలను మాజీమంత్రి, రాయదుర్గంఎమ్మెల్యే కాలవశ్రీనివాసులుకు అప్పగిస్తున్నారని జోరుగా ప్రచారం జరిగినప్పటికీ ఎవరూ ఊహించని విధంగా ఆర్టిసి రీజనల్ చైర్మన్ పూల నాగరాజు పేరును పార్టీ అధిష్టాన వర్గం అధికారికంగా ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే కాలవశ్రీనివాసులు పార్టీజిల్లా అధ్యక్షపదవి తనకువద్దని మొరాయించడంతోనే అదే బోయ సామాజిక వర్గానికి చెందిన పూల నాగరాజుకు అవకాశం దక్కిందని చెప్పవచ్చు. అనంతపురం టిడిపిజిల్లా అధ్యక్షునిగా పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీధర్ చౌదరిని నియమిస్తూ పార్టీ రాష్ట్రశాఖ అధికారికంగా ప్రకటించింది.రాయదుర్గం నియోజకవర్గం గుమ్మఘట్ట జడ్పిటిసిగా పని చేసి పార్టీలో అంచలంచలుగా ఎదిగారు. గతంలలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా కూడా పని చేశారు. ప్రస్తుతం ఆర్టిసి అనంతపురం రీజనల్ చైర్మన్‌గా ఉన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులతో సానిహిత్యం, ప్రోత్సాహం వల్ల పార్టీలో బోయ నాగరాజు కీలకంగా ఎదిగాడని అభిప్రాయం ఉంది. అయితే కొన్నేళ్లుగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, పూల నాగరాజు మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయన్న అభిప్రాయం ఉంది. ఆర్టిసి రీజనల్ చైర్మన్ పదవిని కాలవ ప్రత్యర్థి వర్గం ప్రతిపాదించిందనే అభిప్రాయం లేకపోలేదు. ఏది ఏమైనా టిడిపి జిల్లా అధ్యక్షునిగా పూల నాగరాజు నియామకం చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులను కలుపుకుని ముందుకుసాగడం కత్తి మీద సాములాంటిదే. టిడిపి జిల్లా అధ్యక్షులుగా ఉండాలని గతంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్లు బలంగా వినిపించాయి. ఇప్పటికి నియోజకవర్గ పనులతోపాటు సొంత నిర్మాణ సంస్థ పనులు కూడా ఉండటంతో పార్టీ జిల్లా అధ్యక్ష పదవి వద్దని ఎమ్మెల్యే సురేంద్రబాబు పార్టీ ముఖ్యులకు నచ్చజెప్పినట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో టిడిపి జిల్లా అధ్యక్షునిగా రాయదుర్గంఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేరు దాదాపు ఖరారుచేశారు. అయితే రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలన్న ఆలోచనలో ఉన్నానని తనకు పార్టీ అధ్యక్ష పదవి వద్దని పార్టీ ముఖ్యులకు విజ్ఞప్తి చేసినట్లు తెలియవచ్చింది. అదేసమయంలో కొందరు ఎమ్మెల్యేలు సరైన సహకారం ఉండదని అనవసరంగా రిస్క్ ఎందుకన్నన అభిప్రాయం కూడా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులో ఉన్నట్లు సమాచారం. పార్టీ జిల్లా అధ్యక్ష పదవి వద్దని ఎమ్మెల్యే కాలవ మొరాయించడంతో ఊహించని విధంగా అనంతపురం ఆర్టిసి రీజనల్ చైర్మన్ పూల నాగరాజుకు దక్కినట్లైంది.

పూల నాగరాజు

శ్రీధర్ చౌదరి

టిడిపి జిల్లా అధ్యక్ష పదవికి నరసనాయుడు, గడ్డం సుబ్రహ్మణ్యం, కంబదూరు రామ్మోహన్ చౌదరి పేర్లు కూడా బలంగా వినిపించినప్పటికీ పార్టీ రాష్ట్ర శాఖ సామాజిక సమీకరణలో భాగంగా వారికి అవకాశం ఇవ్వకుండా పూల నాగరాజుకు ప్రాధాన్యత ఇచ్చినట్లైంది.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీధర్ చౌదరి :

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలానికి చెందిన జి.శ్రీధర్‌చౌదరిని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్టీ అధిష్టాన వర్గం నియమించింది. పార్టీలో సీనియర్ నేతగా శ్రీధర్ చౌదరికి గుర్తింపు ఉంది. తెలుగు యువతలో ఎన్నో ఏళ్ల పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. మొన్నటి వరకు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీధర్‌చౌదరి పనిచేసి పార్టీలోకీలకంగా వ్యవహరించారు. పార్టీ నాయకులు, శాసనసభ్యులు, మంత్రి పయ్యావుల కేశవ్‌తో కూడా శ్రీధర్ చౌదరికి మంచి సంబంధాలు ఉన్నాయి. పార్టీ ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ చౌదరి నియామకం టిడిపి వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

పేదలకు ఉన్నతమైన వైద్య సేవలు అందించండి

నిర్వాహకులకు ఎమ్మెల్యే కాలవ సూచన.

రాయదుర్గం డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

పేద ప్రజలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు అందే విధంగా లైన్స్ క్లబ్ మరింత మెరుగైన సేవలను అందించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. లైన్స్ క్లబ్ సహకారంతో బెంగళూరుకు చెందిన శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటిఆపరేషన్ల వైద్యశిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తాను అనంతపురం ఎంపి గా ఉన్న సమయంలో రాయదుర్గం పట్టణంలోనే 21 ఏళ్ల క్రితం లైన్స్ క్లబ్ సహకారంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. అప్పట్లోనే దాదాపు రూ.1.50లక్షలు ఇందుకోసం ఖర్చు చేయటం జరిగిందన్నారు. భవిష్యత్తులో లైన్స్ క్లబ్ మరిన్ని ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బెంగళూరులోని శంకర్ నేత్రాలయాలో ఆత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ఇలాంటి సౌకర్యాలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో లైన్స్ క్లబ్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, ప్రశాంతి, బండి భారతి, తాయి శ్రీనివాసులు, ధనర్జున పోరాళ్ల పురుషోత్తం, గాజుల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

5 సం,లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరి

96.7శాతం చిన్నారులు కు పోలియో చుక్కలు పూర్తి

చిన్నారులు కు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపిడిఓ జయరాములు

గుమ్మఘట్ట డిసెంబర్ 21 ప్రభాతవార్త

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని ఎంపిడిఓ జయరాములు వైద్యాధికారి డాక్టర్ రమేష్ డాక్టర్ సందేష్ షాలోం అన్నారు ఆదివారం చేపట్టిన పోలియో చుక్కలు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు మండలంలోని ఆయా గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాల్లో స్కూల్ లో సచివాలయంలో ఆయా ప్రాంతాల్లో పోలియో చుక్కలు కార్యక్రమం అట్ట హాసంగా ప్రారంభమయ్యాయి ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు మండలం వ్యాప్తంగా ఎంపిపి భవాని మరియు ఎంపిడిఓ జయరాములు మరియు డాక్టర్లు రమేష్,సందేశ్ షాలోమ్ వైద్య సిబ్బంది గుమ్మఘట్ట మరియు తాళ్ళకేర పి హెచ్ సి పరిదిలో 96.7 శాతం మొదటి రోజు నే పూర్తి చేశారు మండలంలోని ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు 5801 మందికి గాను 5611 మందికి ఆదివారం పోలియో చుక్కలు వేసినట్లు మిగిలిన చిన్నారులు కు సోమవారం మంగళవారం అనగా 22,23 వ తేదిలలో పోలియో చుక్కలు వేస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు

సంతే కొండాపురంలో పల్స్ పోలియో

బ్రహ్మసముద్రం డిసెంబర్ 21 ప్రభాతవార్త

పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

సంతే కొండాపురం పంచాయతీలో కోనాపురం గ్రామం లో ఆరోగ్య ఉప కేంద్రం లో 0 నుండి 5 సంవత్సరాల లోపు వరకు నిండు జీవితానికి రెండు చుక్కలు పల్స్ పోలియో కార్యక్రమం ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ మల్లెల వనిత మల్లి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పీహెచ్సీ ఆది బయమ్మ, ఎం ఎల్ హెచ్ పి సల్మా, ఏఎన్ఎం మల్లేశ్వరి టీడీపీ నాయకులు పాపంపల్లి తిప్పేస్వామి దండు కారేగౌడ్ దండు తిప్పేస్వామి శివప్ప అంగన్వాడి సిబ్బంది అంజినమ్మ, గుణమ్మ, ఆశ వర్కర్లు గీత లక్ష్మి తిప్పక్క ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా సాగిన పల్స్ పోలియో

డి.హిరెహాళ్ డిసెంబరు 21 ప్రభాతవార్త

చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి

పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా సాగినట్లు వైద్యాధికారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం డి.హిరెహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించిన సామూహిక పల్స్ పోలియో కార్యక్రమంలో వైద్యాధికారిణి నాజనీన్ సిబ్బందితో కలిసి ఆయన పల్స్ పోలియో కార్యక్రమం చేపట్టారు. తినేది అయినాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3020 మంది చిన్నారులు ఉండగా 2947 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని మిగిలిన చిన్నారులకు సోమవారం, మంగళవారం ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయనున్నట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి లు, ఆరోగ్య కార్యకర్త లు శివకుమార్, శ్రావణి, సిబ్బంది ఫక్రుద్దీన్, మైనార్టీ సభ్యుడు ఖాసింపీర, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా, ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి నాయక్ నాగసముద్రం గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 0-5 సంవత్సరాల వయసు లోపలి పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని తెలియజేసారు, మండల వ్యాప్తంగా 49 బూతులలో 4240 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు మండలంలో 95 పోలియో చుక్కలు వేయడం జరిగిందని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో గల ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి చిన్నారులను గుర్తించి చుక్కలు వేయడం జరిగిందని, తెలియజేశారు.

ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరి

మండల వ్యాప్తంగా 4, 566 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన వైద్య సిబ్బంది

కంబదూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పక పోలియో చుక్కలు వేయించాలని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి పేర్కొన్నారు. కంబదూరు మండల పరిధిలోని వంటారెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం చిన్నారులకు వైద్యాధికారులతో కలిసి పల్స్ పోలియో చుక్కలు వేసి ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కంబదూరు మండల కేంద్రంలో పలు అంగన్వాడి కేంద్రాల్లో మాజీ సర్పంచ్ శ్రీరాములు, బీజేపి మండల కన్వీనర్ కావేటి రాము చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పలువురు మాట్లాడుతూ పిల్లల సంరక్షణ , అంగవైకల్య నిర్మూలన కోసం పోలియో చుక్కలు తప్పనిసరి అని సూచించారు. కంబదూరు, నూతిమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 4,566 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారులు ఆసియా, అశోక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లిరాజు, కూటమి నాయకులు మారుతి , మల్లేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త హనుమంత రాయుడు, గంగాధర, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు..

కొత్తచెరువు డిసెంబర్ 21 ప్రభాతవార్త

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న వైసీపీ నాయకులు దృశ్యం

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53 పుట్టినరోజు వేడుకలను పుట్టపర్తి మాజీ శాసనసభ్యులు దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఆదివారం ఉదయం 10 గంటలకు కొత్తచెరువు మండల కేంద్రంలోని స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ముందుగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కన్వీనర్ శ్యామసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి . ఒకరికొకరు తినిపించుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వాసుపత్రి నందు రోగులకు బ్రెడ్లు పాలు పండ్లు పంపిణీ చేశారు కొత్తచెరువు మండలం వ్యాప్తంగా ఆ పార్టీకి సంబంధించిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని మైలేపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో జగన్మోహన్ రెడ్డి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం హజరత్ మస్తాన్ వలి మసీదు , చర్చలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు వృద్ధాశ్రమాలలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణతో ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తామన్నారు త్వరలో జరిగిపోయే స్థానిక సంస్థల ఎన్నికల లో వైఎస్ఆర్సిపి అత్యధిక స్థానాల్లో గెలుపొందే ప్రతి కార్యకర్తలు కృషి చేయాలన్నారు 2029 జరిగే ఎన్నికల్లో గ్రామస్థాయి నుంచి వైసీపీ పార్టీని బలోపేతంచేసి తిరిగిరెండవసారి జగన్మోహన్రెడ్డిని సీఎం చేసుకోవడం కోసం మేమంతా కలిసి కట్టుగా శ్రమిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నారాయణ, వాల్మీకి శంకర్, మైనార్టీ నాయకులు సయ్యద్ సల్మాన్ లోచర్ల రాజారెడ్డి, చిన్న రాయుడు ఎంపిటిసి గొడ్డలి రఫీ, ఆవుల రాము ఆవుల అశోక్, ఎల్లప్ప, విజయ్ సర్పంచ్ అలివేలమ్మ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా జననేత జగన్ జన్మదిన వేడుకలు

కంబదూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

వైసీపీ నాయకులు కేక్ కట్ చేస్తున్న దృశ్యం

వైకాపా అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాలతో కంబదూరు మండలం వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆదివారం వైఎస్ ఆర్ సర్కిల్ నందు వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని వైసీపీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో సంక్షేమ పథకాలను తొలిసారి ప్రజల గడప వద్దకు తీసుకెళ్లిన ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. అనంతరం పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

ర్యాలీలో పాల్గొన్న వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి

గుంతకల్లు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ క్యాంప్ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలుతోపాటు, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబాబు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా మస్తానయ్యస్వామి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భవాని, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు ఖలీల్, మండల కన్వీనర్ రాము, నాయకులు దశరథరెడ్డి, పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జగన్ జన్మదిన వేడుకకు భారీగా కార్యకర్తలు

53 మంది రక్తదానం

హిందూపురం డిసెంబర్ 21 ప్రభాతవార్త

కేక్ కట్ చేస్తున్న దీపిక వేణురెడ్డి

రక్తదానం చేసిన మున్సిపల్ విపక్ష నేత ఆసిఫ్

వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ హిందూపురం ఇన్చార్జ్ దీపిక వేణురెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేయగా నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి రావడంతో ఘనంగా వేడుకలు జరిగాయి. కొద్దిరోజుల కిందట స్థానిక వైసీపీ కార్యాలయం పై టిడిపి వర్గీయులు దాడి చేసి ధ్వంసం చేసిన క్రమంలో పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి శ్రేణులు తరలివచ్చి జై జగన్.. జై దీపిక వేణురెడ్డి నినాదాలతో హోరెత్తించారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన భారీ కేక్ ను దీపిక కట్ చేశారు. భారతదేశ రాజకీయాల్లో సూపర్ స్టార్ జగన్మోహన్ రెడ్డి అని వేణు రెడ్డి అభిమానించారు. 2029 ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ స్థానాన్ని తాము గెలుపొంది జగన్ కు తొలి బహుమతిగా ఇచ్చి ముఖ్యమంత్రి చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎవరికి భయపడేది లేదని.. ఎంత దాకా అయిన పోతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కవితా రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మున్సిపల్ కౌన్సిల్ వైసిపి విపక్ష నాయకులు ఆసిఫ్, కో ఆప్షన్ సభ్యురాలు సువర్ణమ్మ సహా 53 మంది రక్తదానం చేశారు. జగన్ 53వ జన్మదిన సందర్భంగా 53 మంది రక్తదానం చేసినట్టు ప్రోగ్రాం ఆర్గనైజర్ కవితా రెడ్డి తెలిపారు. రాష్ట్ర వైఎస్ఆర్సిపి మున్సిపల్ విభాగం సంయుక్త కార్యదర్శిగా నియమితులైన అసిఫుల్లా దీపికా వేణు రెడ్డి దంపతులను కృతజ్ఞతగా ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, కురుబ విభాగం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శివకుమార్, చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు జబివుల్లా, బలరామిరెడ్డి, బాలాజీ మనోహర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు నాగమణి, పార్టీ కన్వీనర్లు రాము, రామకృష్ణారెడ్డి, మన్సూర్, శ్రీరామ్ రెడ్డి, చిలమత్తూర్, లేపాక్షి, హిందూపురం టౌన్, రూరల్ ప్రాంతాల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన కే టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు

రాయదుర్గం రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాయదుర్గం స్థానిక కే.టీ.యస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న డిబాలనరసింహులురాయలసీమ విశ్వవిద్యాలయం నుండి సమన్వయ గిరిజన అభివృద్ధి సంస్థ కార్యక్రమాల ప్రభావం ఆదిమ గిరిజన తెగలపై అధ్యయనం అనే పరిశోధనా అంశంపై పిహెచ్.డి పట్టా పొందడం జరిగింది.ఈ పరిశోధనను ఆచార్య యన్. టి. కే.నాయక్గారి మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. ఇలాంటి అంశాన్ని పరిశోధనకు స్వీకరించడం విశేషమని ప్రశంసిస్తూ, కళాశాల న్యాక్ సందర్శనకు వెళ్లే క్రమంలో కళాశాలలో అధ్యాపకునికి డాక్టరేట్ రావడం మంచి పరిణామం అని కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం డా. బాల నరసింహులు గారిని అభినందించడం జరిగినది.

ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

గుమ్మఘట్ట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మండలంలోని ఆయా గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి ఆధ్వర్యంలో వందలాదిమంది కార్యకర్తలు అభిమానుల మధ్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వైయస్సార్సీపి కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో అభిమానులు కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి మండల కన్వీనర్ గౌని లక్ష్మి కాంతరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవింద, సర్పంచులు ఎంపిటిసి లు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హిందువుల ఐక్యతతోనే దేశాభివృద్ధి

-గుత్తిలో ఘనంగా హిందూ సమ్మేళనం

గత్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే మధుసూదన్గుప్తా మాట్లాడుతున్న దృశ్యం

రాజకీయాలకు అతీతంగా దేశంలో ఉన్న హిందువులు ఐకమత్యంగా ఉంటే దేశాభివృద్ధికి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్గుప్తా పేర్కొన్నారు. స్థానిక ఎల్ఎం ఫుట్బాల్ గ్రౌండ్ మైదానంలో ఆదివారం సాయంత్రం భారీ స్థాయిలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పీఠాధిపతి మాతాజీ శ్రీస్వామి శివానందపురి తదితరులు జ్యోతి ప్రజ్వలన గావించారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ సమైక్యతకు ప్రతిరూపం హిందూ సమ్మేళనం అన్నారు. ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాన్ని పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో శంకర్నారాయణగుప్తా, గోపాల్, చింతపండు రమణ, పద్మవాణి బాబు, వెంకటేశ్వర్రెడ్డి, తిప్పయ్యస్వామి, సతీష్, సుధాకర్, మహేష్రెడ్డి, నాగయ్య, సాధన స్కూల్ కరస్పాండెంట్ పిల్లెలి కృష్ణయ్య, శ్రీనివాస స్కూల్ డైరెక్టర్ కృష్ణయ్య, మహర్షి స్కూల్ కరస్పాండెంట్ వేదమూర్తి, రామకృష్ణ, నాగరాజు, భాస్కర్స్వామి, రాజేష్, సునీల్, శ్రీనివాసులు, బిజెపి నాయకులు తిమ్మారెడ్డి, వెంకప్ప, హేమలత, ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీకాంత్, కిషోర్బాబు, పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

-వైద్యాధికారి లావణ్య

చిలమత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

ప్రభుత్వ ఆదేశాల మేరకు చిలమత్తూరు మండల వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయినట్లు వైద్యాధికారి లావణ్య తెలిపారు. మొత్తం 4134 మంది 05 సంవత్సరాల పిల్లలకు పోలియోచుక్కలు వేసినట్లు చిలమతూర్ వైద్యాధికారి లావణ్య, కోడూరు వైద్యాధికారి నికేష్ తెలిపారు. ఇందులో భాగంగా స్థానిక బస్ స్టేషన్ సమీపంలోని బూత్లో మండల కన్వీనర్ శ్రీనివాసులు, బిసి కాలనీలోని బూత్లో జెడ్పిటిసి అనూష పోలియో చుక్కలువేశారు. ఈకార్యక్రమాన్ని 9 రూట్స్గా విభజించి, 82 బూతులు, 2 ట్రాన్సిట్ బూతులు, 1 మొబైల్ టీం ద్వారా పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలేని పిల్లలకు సోమ, మంగళవారాల్లో సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారని ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని పోలియో రహిత భారత్ను ఏర్పాటు చేయుటలో సహకరించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జయచంద్రకుమార్, పర్యవేక్షకులు, ఎంఎల్హెచ్పిలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

బెలుగుప్ప, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్.జగన్మోహన్రెడ్డి 53వ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్రెడ్డి పాల్గొని కేక్ కటాచేసి నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు. అంతకు ముందు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలుల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్రెడ్డి మాట్లాడుతూ.. జగన్మోహన్రెడ్డి మంచి పరిపాలన అందించారని కొనియాడారు. ప్రస్తుత పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మచ్చన్న, రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు, శివలింగప్ప, సర్పంచు రామిరెడ్డి, సర్పంచులు రామిరెడ్డి, ఎరిస్వామి, రుద్రానంద, పురుషోత్తం, ఎంపిటిసిలు, వైఎస్ఆర్సిపి నాయకులు పురుషోత్తం రాజు, మండల నాయకులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

లేపాక్షి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

చెక్కులను అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి మండలానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు మంజూరైన 1,59,584 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కలను ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రజా సంక్షేమం గురించి ఆలోచించే వ్యక్తి అని కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలైతే మొత్తం కుటుంబం కలత చెందుతుందని మీ కుటుంబంలో వ్యక్తి అనారోగ్యానికి గురి కావడం నిజంగా బాధాకరమని మీకు కష్టాలు వచ్చినప్పుడు మీ కుటుంబానికి పెద్ద కొడుకుగా నందమూరి బాలయ్య ఆదుకుంటారని ఆ మాట ఇప్పుడు నిలబెట్టుకుంటున్నారని ఆసుపత్రికి ఖర్చులకోసం తన వంతుగా ముఖ్యమంత్రి సహాయనిధి మొత్తాన్ని చెక్కులు రూపంలో వారికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్కుమార్, ఎంపిటిసి గంగాధర్, ప్రభాకరెడ్డి, జయకృష్ణరెడ్డి, సీటీ ఆంజనేయులు, వెంకటేష్, నాగరాజు, శ్రీరామప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చెన్నప్ప, షేక్షావలి, జయచంద్ర, రాజారెడ్డి, సతీష్, శ్రీరామప్ప, గోవిందు, డిష్ మంజు, అంగడి అంజి, ఎన్.బి.కె మూర్తి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

28న ఉరవకొండలో హిందూ సమ్మేళనం

-కరపత్రాలు విడుదల చేసిన సమితి సభ్యులు

ఉరవకొండ, డిసెంబరు 21 ప్రభాతవార్త

హిందూ సమ్మేళనం కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

ఆర్.ఎస్.ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈనెల 28న ఆదివారం ఉరవకొండ పోలీస్ మైదానంలో మధ్యాన్నం 3 గంటలకు నుండి హిందూ సమ్మేళనం జరుగుతుందని నిర్వహణ సమితి తెలిపింది. పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆవరణంలో ఆదివారం సమితి సభ్యులు కరపత్రాలను విడుదల చేశారు. హిందూ సమ్మేళన

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శిరీష్‌రెడ్డి నియామకం

శిరీష్‌రెడ్డి

అనంతపురం సిటీ,
డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా శిరీష్‌రెడ్డి ని నియమించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి రాష్ట్ర చైర్మన్ దయాకర్, రాష్ట్ర ప్రధాన కార్య ద ర్శి షేక్‌బాజీ ఆదేశాల మేరకు జి ల్లా కమిటీని బలోపేతం చేస్తున్నట్లు జిల్లా చైర్మన్ రామాంజినే యులు పేర్కొ న్నారు. అందులో భాగంగానే జెఎన్‌టియుఏ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా కొనసాగుతున్న శిరీష్‌రెడ్డి చేస్తున్న సేవలను ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని గుర్తించి జిల్లా ప్రధాన కా ర్యదర్శిగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు శిరీష్‌రెడ్డిని అభినందించారు. అదే విధంగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర జిల్లా నాయకులకు శిరీష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానిన పేర్కొన్నారు.

ఆంధ్ర సీనియర్ జట్టుకు వినయ్‌కుమార్ ఎంపిక

వినయ్‌కుమార్

అనంతపురం సిటీ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఆంధ్ర సీనియర్ వన్‌డే టీం జట్టుకు జిల్లాకు చెందిన వినయ్‌కుమార్ ఎంపికయ్యారు. బిసిసిఐ ఆధ్వర్యంలో డిసెంబర్ 24 నుంచి జనవరి 8 వరకు బెంగుళూరులో జరగనున్న విజయ్ అజారే టోర్నమె ంట్‌లో విజయ్ కుమార్ ఆంధ్ర జట్టు నుంచి ఆడనున్నారు. జిల్లాకు చెందిన వినయ్‌కుమార్ గతంలో ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో అమరావతి రాయల్స్ జట్టులో ఆడారు. అనేక టోర్నీలలో ప్రతిభను కనబర్చి ఆంధ్ర టీం వండే జట్టుకు వినయ్ కుమార్ ఎంపిక కావడం పట్ల అనంతపురం జిల్లా క్రికెట్ అసోషియేషన్ కార్యదర్శి యుగం ధర్‌రెడ్డితోపాటు పలువురు క్రీడాకారులు ఆయనను అభినందించారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం
- అనుంపల్లి పల్స్‌పోలియో కార్యక్రమంలో సర్పంచ్ నారాయణస్వామి

చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ నారాయణస్వామి.

పామిడి,
డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఐదేళ్ళలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని అనుంపల్లి సర్పంచ్ నారాయణస్వామి పిలుపు నిచ్చారు. మండల పరిదిలోని అనుంపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన పల్స్‌పోలియో కార్యక్రమానికి హాజరైన సర్పంచు నారాయణ స్వామి చిన్నారు లకు పోలియో చుక్కలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పోలియో చుక్కలు చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు బాసటగా నిలుస్తాయని తెలిపారు. ఐదేళ్ళలోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయ టం ద్వార వారిని పోలియో మహమ్మారి నుండి కాపాడవచ్చని తెలియ జేశారు. పోలియో రహిత సమాజాన్ని అందించటమే లక్ష్యంగా ప్రభుత్వాలు దేశవ్యాప్తింగా ఐదేళ్ళలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని సర్పంచ్ నారాయణస్వామి వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కాయల మహేష్, ఆరోగ్య, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులు

ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్,
డిసెంబర్ 21 ప్రభాతవార్త

డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియం అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ ప్లేయర్ మధుసూదన్ రెడ్డి అనంతపురం సహకారంతో ఇంటర్నల్ బ్యాడ్మింటన్ షటిల్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ హాజరై మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ప్రశాంతను కలిగిస్తా యి అని జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలని తద్వారా ఆరోగ్యం సమకూ రుతుందని, పోటీలలో గెలుపు ఓటములు సహజమని సమానంగా తీసుకోవా లని స్టేడియం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడారు. ఈ పోటీలలో మొదటి స్థానంలో నాగభూషణ రెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి నిలువగా రెండవ స్థానంలో ఉపాధ్యాయులు శివప్రసాద నాయుడు, సుభాష్ మూడో స్థానంలో యువ క్రీడాకారుడు విజయ్, అగ్రికల్చర్ రాజేంద్రప్రసాద్ నిలిచారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమాన్ని సీనియర్ ప్లేయర్ కోనా మధుసూదనరెడ్డి స్పాన్సర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఇండోర్ స్టేడియం డి.ఎస్.డి.ఓ మంజు ల, అసోసియేషన్ అధ్యక్షులు మేరా యువ భారత్ శ్రీనివాస్, గౌరవ ప్రెసిడెంట్ రవీంద్రారెడ్డి, హనుమంత రెడ్డి, సెక్రటరీ డాక్టర్ సుబ్బారావు కోశాధికారి రామాంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, రామకృష్ణారెడ్డి, రాజేంద్రప్రసాద్ నరేంద్ర, జాయింట్ సెక్రెటరీ బాబు, నరసప్ప, టీచర్, శీనా ధనంజయ నాయుడు సెటిల్ బ్యాడ్మింటన్ కోచ్ నరేష్ పాల్గొని తనవంతు సహకారం అందించారు.

గాండ్ల సంఘం 2026 ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన వన్‌టౌన్ సిఐ వెంకటేశ్వర్లు

క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న వన్‌టౌన్ సిఐ వెంకటేశ్వర్లు

అనంతపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా కమిటీ రూపొందించిన 2026 ఆంగ్ల సంవత్సరం నూతన క్యాలెండర్ను వన్టౌన్ సీఐ వెంకటేశ్వర్లు ఆదివారం సాయంత్రం స్థానిక గుత్తి రోడ్డులోని ఆ సంఘం కార్యాలయంలో రిటైర్డ్ ఏఎస్ఐ రాముడుతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గాండ్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెరవల్లి రాము అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించడం హర్షణీయమన్నారు. గాండ్ల కుల సామాజిక వర్గీయులు విద్యాపరంగా, సంక్షేమ పరంగా అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. లెక్చరర్ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏఎస్సై రాముడు, అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిగిచెర్ల నాగరాజు, గాండ్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరాముడు, కోశాధికారి లక్ష్మినారాయణ తదితరులు ప్రసంగించారు. అనంతరం ముఖ్య సిఐ వెంకటేశ్వర్లు, ఆహ్వానితులు రిటైర్డ్ ఏఎస్ఐ రాముడును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.రామాంజనేయులు, మహిళ విభాగం నాయకురాలు లలితమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్రబోస్, మాజీ అధ్యక్షులు రామయ్య, గాండ్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి నరసింహుడు, రాష్ట్ర మీడియా సెక్రటరీ కేపీ కుమార్, సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు

శింగనమల, డిసెంబర్ 21 ప్రభాతవార్త

పామిడిలో ఎలాంటి ఆధారాలు లేకుండానే మొబైల్‌ఫోన్ సిమ్‌ల విక్రయాలు
- కొనుగోలుదారుల వద్ద అధిక మొత్తాన్ని దండుకుంటున్న సభ్-డీలర్
- సిమ్ కొనుగోలు చేసినప్పటికీ రీచార్జ్ చేయటం లేదంటూ మహిళల మండిపాటు

పామిడి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

అదేదో మారుమూల ప్రాంతం అనుకుంటున్నారా.. నిత్యం ప్రజల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతమే పామిడి పట్టణం.. వస్త్ర వ్యాపార రంగంలో రెండవ ముంబాయిగా ప్రసిద్ధిగాంచిన ఈప్రాంతం ప్రస్తుత తరుణం లో ఓ మాయా ప్రపంచగా మారిపోతుందన్నది పలువురి వాధన. వస్త్ర వ్యాపార రంగం కావటంతో ఎప్పుడూ ప్రయాణికులు, గ్రామీణుల రాకపోకలతో కిటకిటలాడుతున్న పట్టణంలో వివిధ కంపెనీల మొబైల్‌ఫోన్ సిమ్‌ల విక్రయం యాక్టివేషన్‌కు సంబందించి కంపెనీలకు సంబందించిన సభ్-డీలర్‌గా వ్యవహరిస్తున్న ఓ వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండానే సిమ్‌ల ను విక్రయిస్తూ కొనుగోలుదారుల నుండి అధిక మొత్తంలో డబ్బును దండుకుం టున్నట్లు పలువరు వాఖ్యానిస్తుండటం గమనార్హం. ఇదేక్రమంలో సిమ్‌లను కొనుగోలు చేసినప్పటికీ సదరు వ్యక్తి రీచార్జ్ చేయటంలో కాలయాపన చేస్తూ తన చుట్టూ ప్రదక్షణలు చేయించుకుంటూ నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుండటం పట్ల పలువరు మహిళలు మండి పడుతున్నట్లు తెలుస్తోంది. ఇదివరకు ఇక్కడ నకిలీ ఇన్సూరెన్స్, ఇళ్ళపట్టాలు, రిజిష్ట్రార్ డాక్యుమెంట్ల చెలామణి అధికంగా ఉండేది చనిపోయిన వారి పేర్లతో ఉన్నటువంటి డాక్యుమెంట్లను బ్రతికున్న వారి పేర్లపై సృష్టించే సిద్ధహస్తులున్న తరుణంలో అనేక నకిలీ డాక్యుమెంట్లు బహిర్గతమైన సంఘటనలు కో.కొల్లలు. ప్రస్తుత నేపద్యంలో ఎలాంటి ఆధారాలు లేకుండానే మొబైల్‌ఫోన్ సిమ్‌ల విక్రయాలు జోరందుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ప్రతిమనిషికి మొబైల్‌ఫోన్ వాడకం తప్పనిసరి కాగా సిమ్‌ల విక్రయాలు కూడా అధికం అయ్యాయి ప్రతి ఒక్కరూ తమ మొబై ల్‌ఫోన్‌లో రెండేసి సిమ్ కార్డుల వాడకం పరిపాటిగా మారిపోవటంతో కొందరి అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న వివిధ కంపె నీల సిమ్‌ల విక్రయం యాక్టివేషన్‌కు సంబందించి సభ్-డీలర్ అనేక మందికి ఎలాంటి ఆధారాలు లేకుండానే సిమ్‌లను విక్రయిస్తూ సొమ్ము చేసుకుం టున్నారన్న విమర్శలు గుప్పుమంటున్న క్రమంలో నేరాలు, బెదిరింపులు, దౌర్జన్యాలు, అసాంఘీక కార్యకళాపాలకు పట్టణం నిలయంగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటినా పోలీసులు, సంబందిత వివిధ కంపెనీల డీలర్లు స్పందించి ఎలాంటి ఆధా రాలు లేకుండానే మొబైల్‌ఫోన్ సిమ్‌ల విక్రయాలపై దృష్టిని కేంద్రీకరించి భవి ష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతిఒక్కరినీ సేవా దృక్పదంవైపు నడిపించటమే లయన్స్‌క్లబ్ లక్ష్యం
- ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు
- ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన

.కంటిచూపు మందగించిన మహిళను పరీక్షిస్తున్న డాక్టర్ అంజలి.

మొక్కలను పంపిణీ చేస్తున్న డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు.

పామిడి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ప్రతిఒక్కరినీ సేవా దృక్పదంవైపు నడిపించటమే లయన్స్‌క్లబ్ లక్ష్యం అని ఆసంస్థ వ్యవస్థాపక అద్యక్షులు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం నందు లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారు ఆదివారం ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పేదరికాన్ని పారద్రోలటమే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ ముందుకెళ్తోందని తెలిపారు. మానవ జీవితానికి కంటిచూపే మార్గాన్ని చూపిస్తుందని అందువల్ల కళ్ళను నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అద్యక్షులు రఘువీర్ రావ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఆరోగ్యం పరంగా లయన్స్‌క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో బాగస్వాముల కావాలని కోరారు. అనంతరం బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి కంటి వైద్యనిపు ణురాలు అంజలి కంటిచూపు మందగించిన 120 మందిని పరీక్షించి అందు లో 40 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. కంటి పరీక్షలను చేయిం చుకోవటానికి వచ్చిన వారితో శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం కిటకిటలాడగా ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన లభించినట్టైంది. వైద్యశిభిరానికి హాజరైన వారందరికీ అద్యక్షులు రఘువీర్‌రావ్ అన్నదానం చేశారు.

పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలను నాటాలి : పర్యావరణ పరిరక్షణ, భావితరాల భవిష్యత్తు కోసం ప్రతిఒక్కరూ విరివగా మొక్కలను నాటాలని లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అద్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయు డు పిలునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాద్యత అంటూ ఉచిత దంత మెగా వైద్యశిభిరంలో మొక్కలను పంపిణీ చేశారు. మానవాళికి ప్రాణవాయువును అందించే మొక్కలు సకల జీవకోటికి ప్రాణాదారమని వివరిస్తూ మొక్కలను పెంచటం కారణంగా పెరుగుతున్న వాతావరణ కాలు ష్యాన్ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షిస్తాయని తద్వార వర్షాలు కురుస్తూ పచ్చదనం వెల్లువిరుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి పట్రా శ్రీనివాసులు, ఉపాద్యక్షులు జయరాం, ఆర్ఎంపీ గంగశేఖర్, దూదేకుల షేక్షావలి, పట్రా నరేష్‌కుమార్, అమర్నాథ్‌రెడ్డి, పట్రా రాజేష్, ముండే షేక్షావలి, బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి ఆర్గనైజర్ నీల శివశంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కట్టకిందపల్లిలో ఘనంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు
వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడు మా గుండెలో ఉంటారు,
వైఎస్ జగన్ అభిమాన సంఘం అధ్యక్షులు,నాయకులు.

పాలాల్లో కూలీలతో కలసి కేక్ కట్ చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,డిసెంబర్ 21 ప్రభాతవార్త:

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడు మా గుండెలోనే ఉంటారనివైఎస్ జగన్ అభిమాన సంఘం అధ్యక్షులు శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి నీరుగంటి నారాయణరెడ్డి, నాయకులు శివారెడ్డి,మాజీ సర్పంచ్‌యల్లప్ప,ఎస్సీ సెల్ మెంబర్ బసంపల్లి రామా ంజినేయులు పేర్కొన్నారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు అనం త రూరల్ మండలం కట్టకిందపల్లి పంచాయితీలో నీరుగంటి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలోని వైసిపి నాయకులు,కార్యకర్తలు,రైతు కూలీలు వారిలో తోటలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జగన్‌పైన మాకు ఉన్న అభిమానం,ప్రేమ ఇలాగే ఉంటుందని జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడు మా గుండెలోనే ఉంటారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను రూరల్ మండలం కట్టకిందపల్లిలోని నాయ కులు,కార్యకర్తలు,రైతు కూలీలతో కలసి ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. జగన్‌న్న నూరేళ్లు ఆరోగ్యంగా ను, కుటుంబ సభ్యులతో సంతోష మంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలు వైస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనంత రాష్ట్ర ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ ప్రజల కోసం అనేక సం క్షేమ పథకాలు తీసుకవచ్చి వాటిని అమలు చేసిన ఘనత వైఎస్ జగన్ మోహ న్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలోవైసిపి నాయకులు, కార్యకర్తలు,మహిళ రైతు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు బి.కె.యస్ లో 99% పూర్తి
చిన్నారులకు పోలియోచుక్కలు వేసిన ఎంపీపి సునిత

పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ దాసరి సునీత

బుక్కరాయసముద్రం డిశంబర్ 21 ప్రభాతవార్త

జాతీయ పోలియో నివారణ కార్యక్రమంలో భాగంగా బుక్కరాయ సముద్రం మండలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిదిలోని గ్రామాల్లో పల్స్ పోలియో నిర్మూలన టీకాల కార్యక్రమం నిర్వహించారు,మండల కేంద్రంలోని ఆర్‌టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్సిట్ పాయింట్ని ప్రారంబించి మొదటగ చిన్నారులకు ఎంపీపీ దాసరి సునీత,సర్పంచు పార్వతి పోలియో చుక్కలు వేశారు.అనంతరం.ఈ కార్యక్రమానికి పరిశీలించడానికి రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ హేమంత్,ఆర్‌టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ట్రాన్సిట్ పాయింట్ని ఆయనతో పాటు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శశిభూషణ్,ప్రోగ్రాం ఆఫీసర్ జిల్లా మలేరియా అధికారి ఓబులు,వైద్యాదికారి తెహరున్నీసా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మోహన్‌రావు వైద్యసిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లడుతూ ఏ ఒక్క చిన్నారి కూడ పోలియో చుక్కలు వేయకుండా ఉండకూడదని కచ్చితంగా ప్రతి ఒక్క చిన్నారికి పోలి యో టీకాలు వేయించి 100% కార్యక్రమాన్ని విజయవం తం చేయాలన్నారు.మండల పరిదిలో 4773 మంది చిన్నారులకు గాను 4763 మంది పిల్లలకు పోలియో చుక్కలు 40 పోలియో కేంద్రాల ద్వార వేయడం జరిగిందన్నారు.

రాబోయేది వైసీపీ ప్రభుత్వమే
- జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావటం తధ్యం - ఆపార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి వెల్లడి - ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు



.వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పెమ్మక చెన్నకేశవరెడ్డి

పామిడి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావటం తధ్యం అని ఆపార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి జోష్యం చెప్పారు. ఆ ంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి జన్మ దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని ఆదివారం ఆపార్టీ శ్రేణులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించిన అనంతరం పెద్దఎ త్తున బాణాసంచాను పేలు స్తూ కేక్ కట్ చేసి సంబరాలను జరుపు కున్నారు. ఈసందర్భంగా పెమ్మక చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఏ కూటమి పాల నలో రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహ న్‌రెడ్డి ఐదేళ్ళ కాలంలో అన్నివర్గాల ఆర్థికాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తద్వార రాష్ట్రంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. జగ న్మోహన్‌రెడ్డి భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులను అది.రోహించాలని ఆకాంక్షిస్తూ దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలను ప్రసాదిం చాలని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో వైసీపీ పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్‌రె డ్డి, ఉపాద్యక్షులు సల్లావు ద్దీన్, తుల్లా భాయ్, మండల ఉపాద్యక్షులు నీలూరు హరినాథ్‌రెడ్డి, ఎస్సీ సెల్ ఉపాద్యక్షులు మునగల రంగనాయకులు, అనుంపల్లి సర్పంచ్ నారాయణ స్వామి, నాయకులు మహేశ్వర్‌రెడ్డి, మీసాల రామచంద్ర, పామిడి సూరి, పి.కొం డాపురం నరశింహ, ఖాసీం, గజరాంపల్లి దేవేంద్ర, వంకరాలజుకాల్వ తలారి నరశింహ, గౌస్, అబూ సాలెహ్, రజాక్, కొడవండ్ల రామాంజనేయులు, ధనుంజయరెడ్డి, నీలకంఠారెడ్డి, ఎద్దులపల్లి శివారెడ్డి, సుధాకర్, బాలకృష్ణ, రామ్మోహన్‌రెడ్డి, నక్కా ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

26 నుండి సౌమ నస్క యాగం

అనంతపురం కల్చరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

సనాతన ధర్మాన్ని, సంస్కృతి సాంప్రదాయాలను యువతరంకు వారికి అందించాలని శ్రీ జ్ఞానపీఠం, శ్రీ చంద్ర శేఖర సరస్వతి వారు మూడు రోజులపాటు సౌమ నస్క యాగం నిర్వహిస్తున్నట్లు పీఠం వ్యవస్థాపకులు మధుసూదన్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానపీఠం వార్షిక యాగంలో భాగంగా 26 27 28 మూడు రోజులపాటు రెండవ రోడ్డు లోని కాంపౌండ్ ప్రాంగణంలో యాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 645 8:30 వరకు 8:40 నుంచి 12:30 మరి మధ్యాహ్నం మూడున్నర నుండి 8:30 వరకు విశేష పూజలు హోమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యాగఫలం పొందాలని కోరారు.

మండల పరిధిలోని చిన్నజలాలపురం గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ యూత్ నాయకుడు చిన్న జలాలపురం సుధాకర్ ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అట్టె ధనుంజయ, నరేష్‌కుమార్, ప్రసాద్, ప్రభాకర్, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో దాసరి వెంకటరమణ

కేక్ కట్ చేస్తున్న వైసిపి నేతలు

శింగనమల, డిసెంబర్ 21 ప్రభాతవార్త

వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్, నాగలగుడ్డం గ్రామం వైఎస్ఆర్‌సిపి నాయకులు దాసరి వెంకట రమణ, బ్యాళ్ల శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈఎస్ఐసి యాక్ట్ ద్వారా వైద్య సదుపాయాలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఎస్‌పిఆర్ఇఇ ప్రోగ్రామ్ ద్వారా ఈఎస్ఐసి ప్రోగ్రామ్‌లో ఎన్రోల్‌మెంట్ చేసుకోవటానికి గవర్నమెంట్ మంచి సదవకాశం కలిగించారు. స్కూల్‌కి సంబంధించిన సిబ్బంది, వారి కుటుంబ సభ్యులందరికీ ఈఎస్ఐసి యాక్ట్ ద్వారా వైద్య సదుపాయాలు, మెంబర్స్ పిల్లలకి మెడికల్ కాలేజ్ సీట్ సాధించిన వారికి గవర్నమెంట్ ఉచితంగా విద్యను కలిపించడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో ఎస్ఎస్ ఐసి తిరుపతి అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ గారు, ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ గోపాల్ ఇఎస్ఐసి మేనేజర్ హిందూపూర్ మోహన్, సిఎస్ఐసి మేనేజర్ జగదీశ్వర్ రెడ్డి వీరితోపాటు ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి వచ్చిన 180 మందిగా కరస్పాండెట్స్ పాల్గొన్నారు. సదస్సులో భాగంగా ఇఎస్ఐసి ఆఫీసర్స్‌కు సత్య సాయి జిల్లా అనంతపూర్ జిల్లా వారు విన్నవుం చుకోవడం ఏమనగా ఈ రెండు జిల్లాలలో హాస్పిటల్ సౌకర్యం కల్పించాలని, డిసెం బర్‌లో నిర్ణయించిన గడువుని ఫిబ్రవరి వరకు పొడిగించాలని కోరడం జరిగింది. ఈరోజు ఈఎస్ఐ మీటింగు కమలానగర్లోని వివేకానంద కాలేజీలో జరిగింది. ఈ సమావేశం తిరుపతి అనంతపూర్ హిందూపూర్ ఈఎస్ఐ ఆఫీసర్లతో పాటు అప్పుమ స్టేట్ చీఫ్

04ATP21_04ATP21.qxd 21-12-2025 PM 11:30 Page 1

మీ పిల్లలకు తప్పక పోలియో చుక్కలు వేయించండి

తల్లిదండ్రులకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి.

రాయదుర్గం డిసెంబర్ 21 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా పోలియో కేసులు లేనప్పటికీ బంగ్లాదేశ్ లాంటి సరిహద్దు దేశాల నుండి వచ్చేవారి వల్ల ప్రమాదం ఉండవచ్చన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయిస్తుందని ఎమ్మెల్యే కాలవ తెలియ జేశారు. రాయదుర్గం పట్టణంలో ఆదివారం ఆయన పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోలియో నిర్మూలన కోసం భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు పోలియో చుక్కల ఆదివారంగా నిర్వ హిస్తోందన్నారు. ఐదు సంవత్సరాల లోపు వయసున్న పిల్లలు రాయదుర్గం నియోజకవర్గంలోనే 24 వేల మందికి పైగా ఉన్నారన్నారు. వాళ్ళందరికీ పోలియో చుక్కలు వెయ్యాలనే లక్ష్యంగా పెట్టుకొని సిబ్బంది ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసారన్నారు. ఈ సెంటర్ కు తీసుకొచ్చిన పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తారని, రాలేకపోయిన వాళ్ళ ఇల్ల దగ్గరికి సోమవారం సిబ్బం దివెళ్ళి పోలియో చుక్కలు వేయ డం జరుగుతుందన్నారు. డిజిట ల్ ఇండియాలో భాగంగా ఈ సారి ప్రతి ఐదు సంవతరాల లో పు ఉన్న పిల్లల పేర్లన్నీ కూ డా నమోదయి ఉన్నాయన్నారు. ఎవరైతే రాలేదో వాళ్ళందరూ కూడా తప్పక సద్వినియోగం చేసు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అ ధ్యక్షు డు బండి కృష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శి కిరణ్, డబ్బిడి శివ, పోరాళ్ల పురు షోత్తం, పసుపులేటి నాగరాజు, మెకానిక్ మల్లి తదితరులు పాల్గొన్నారు.

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండినేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవ చ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు... నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ..నేడు అన గా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలి పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధి ంచి అర్జీలను అందజే యా లన్నారు. అర్జీదా రులు గతంలో ఇచ్చిన అర్జీల కు సంబంధి ంచిన స్లిప్పును తీసుకురా వాలని సూచించారు. సమస్య పరిష్కారమైన ప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్స్ అప్‌లో పంపిస్తు న్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్‌కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించా లన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీ దును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

సోమలదొడ్డిలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న సునీత

ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచన.పోలియో రహిత సమాజమే మన లక్ష్యం కావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు నిచ్చారు.

అనంతపురం రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం పరిధిలోని సోమలదొడ్డి గ్రామంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పిల్లలకు ఆమె స్వయంగా పోలియో చుక్కలు వేశారు. గ్రామంలో ఎంత మంది చిన్నారులు ఉన్నారు.. ఎన్ని డోసుల డ్రాప్స్ అందుబాటులో ఉన్నా యన్నది ఆరా తీశారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపల వయసు గల పిల్లలకు పోలియో చుక్కలు కచ్చితంగా వేయించాలని ఈ సందర్భంగా ఎమ్మె ల్యే సునీత సూచించారు. పిల్లల తల్లులకు పిల్లల పెంపకంలో తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వైద్య సిబ్బందికి కూడా తల్లి బిడ్డల ఆరోగ్యం గురించి గ్రామాలలో అవగాహన తీసుకురావాలని సూచించారు. ఇవాళ ఏదైనా కారణంతో పోలియో చుక్కలు వేయంచుకోని వారి వివరాలు సేకరించాలని.. రేపు, ఎల్లుండి వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సోమలదొడ్డిలోని శ్రీ అశ్వర్థ నారాయణ స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. ముందుగా స్వామి వారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తర్వాత ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యు లకు శుభాకాంక్షలు తెలియ జేశారు. కమిటీ సభ్యులందరూ ఆలయ అభి వృద్ధి కోసం తోడ్పడాలని ఇక్క డున్న ఆలయానికి ఉన్న ఆస్తుల నుపరి రక్షించాలన్నారు. కల్యాణ మండపం ఏర్పాటుపై దృష్టి సారించాలని.. ఇందుకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఆలయ అభివృద్ధిపై ఒక ప్రణాళిక తయారు చేయాలని ఆలయ కార్యనిర్వాహణ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొన కొండ రాజేష్, ఎంపీటీసీ లక్ష్మీ విశ్వ నాథ్, స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే

ఆరు సంవత్సరాల్లోపు పిల్లలకు పోలియో చుక్కలు వరం

రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

అనంతపురం వైద్యం డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఆరు సంవత్సరాల్లో పిల్లలకి ప్రభుత్వం ఉచితంగా అందించే పోలియో చుక్కలు వరం వంటివి అని రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు పోలియో చుక్కల దినోత్సవం పురస్కరించుకొని రోటరీ స్కూల్ ప్రాంగణంలో ఆరు సం వత్సరాల లోపు చిన్నపిల్లలకు అందించే పోలియో చుక్కల కార్యక్రమం కి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారు లకు పోలి యో చుక్కలు వేశారు

ప్రభుత్వమే కాకుండా రోటరీ సంస్థ తరఫున పోలియో నిర్మలకు 1985 నుండి కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశా రు దాదాపు 122 దేశాలలో మూడు బిలియన్ల పిల్లలకు పోలియో చుక్కల కార్య క్రమం రోటరీ ద్వారా జరిగిందని పేర్కొన్నారు పోలి యో బారిన పడకుండా 99.9 మంది చిన్నారులను కాపాడు కోగలిగామని దీన్ని కొనసా గించి 100 పూర్తి చేయాలని అన్నారు

చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

నిండు జీవితానికి రెండే రెండు పోలియో చుక్కలు వేయించాలి

- ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

నిండు జీవితానికి రెండే రెండు పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వా సుపత్రిలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా మార్చడానికి ప్రజలంతా సహకరించి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయి ంచి పోలియో రాకుండా తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తాడిపత్రి మున్సిపాలిటీ, మండలంలో 100 సెంటర్లు, 415 మంది సిబ్బందితో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. తాడిపత్రి మున్సి పాలిటీలో 40 సెంటర్లు 175 మంది సిబ్బంది, తాడిపత్రి మండలంలో 60 సెంటర్లలో 240 మంది సిబ్బందితో కలిసి 18091 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేలా లక్ష్యాన్ని ఏర్పాటు చేశారు. ఉదయాన్నే ఆయా సెంటర్ల వద్ద పల్స్ పోలియో కార్యక్రమాన్ని అంగన్‌వాడి వర్కర్లు, ఏఎన్ఎంలు హెల్పర్లతో కలిసి చిన్నారులకు పల్స్ పోలియో డ్రాప్స్ వేశారు. ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఐదు వరకు ఆయా సెంటర్ల వద్ద సిబ్బంది అందుబాటులో ఉండి చిన్నారులకు పోలియో చుక్కలు వేసే విధంగా ఏర్పాటు చేయడంతో చిన్నారుల తల్లిదండ్రులు వారి సమీపంలోని సెంటర్ల వద్దకు వెళ్లి పల్స్ పోలియో చుక్కలను చిన్నారులకు వేయించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ డాక్టర్ సుమన్, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

టైలర్స్‌కాలనీలో : ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం టైలర్స్ కాలనీలోని ప్రకాశం హైస్కూల్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు 21వ వార్డు కౌన్సిలర్ టి.హుస్సేన్‌బాష పోలియో చుక్కలు వేశారు.

శ్రీనివాసపురంలో : శ్రీనివాసపురం 32వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ లక్ష్మినారాయణ (లచ్చి) ఆధ్వర్యంలో త్రిబుల్ఎస్ఆర్ స్కూల్‌లో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

సిపిఐ కాలనీలో : ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం సిపిఐ కాలనీలోని పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్‌చైర్‌పర్సన్ తలారి అరుణ సిపిఐ కాలనీలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

అంబేద్కర్‌నగర్‌లో : ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం అంబేద్కర్‌నగం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ఇన్‌చార్జ్ బోసి రామచంద్ర చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిలో ఘనంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

తాడిపత్రిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైకాపా నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకు లు కార్యకర్తలు పార్టీ కార్యాలయం వద్ద భారీ కేకును ఏర్పాటు చేసి కట్ చేశారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన ఘనత జగన్‌మో హన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలందరూ తిరిగి జగన్‌మోహ న్‌రెడ్డిని అధికారంలోకి తీసుకురావాలని కోరుకుంటున్నారని పెద్దారెడ్డి పేర్కొన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు కేకును పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచం రామ్మోహన్‌రెడ్డి, భోగాలకట్ట వెంకట రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఖత్తర్‌లో వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ సమావేశం - వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, డిసెంబర్ 21 ప్రభాతవార్త

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఖత్తర్‌లో వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం ఉత్సాహంగా, ఆత్మీయంగా జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగం కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. నాయకత్వం అంటే కేవలం ఎన్నికలు గెలవడం కాదు, రాష్ట్ర భవిష్యత్తును తీర్చి దిద్దడమే నిజమైన స్టేట్స్‌మెన్ షిప్ అన్నారు. వైఎస్.జగన్ కేవలం ఒక నాయకుడిగా మాత్రమే కాకుండా ఒక స్టేట్స్‌మెన్‌గా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వారికి ఇచ్చేయడం అభివృద్ధి కాదు, కాగితాలపై డాక్యుమెంట్లు తయారు చేయడం అభివృద్ధికాదు, పిల్లలకు మంచి చదువు, పేదలకు వైద్యం, యువతకు ఉద్యోగాలు, కుటుంబాలకు గౌరవంగా జీవించే అవకాశం కల్పిం చడమే నిజమైన అభివృద్ధి అన్నారు. ఈ పుట్టిన రోజు వేడుకలు ఒక్కరోజుతో ముగియదన్నారు. సత్యం సేవ ప్రజల పక్షాన నిలబడే ఉద్య మం కొనసాగుతుంది. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా మారుతుందన్నారు.

మాట్లాడు తున్న ఆలూరు సాంబ శివారెడ్డి

ఆలూరు సాంబశివారెడ్డికి కేక్ తినిపిస్తున్న ఎన్ఆర్ఐలు

రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన

- కార్యకర్తలను అభినందించిన శైలజానాథ్, సత్యనారాయణ రెడ్డి

నార్పల డిసెంబర్ 21 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సంద ర్భంగా వైసీపీ శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజనాథ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యం లో ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరా మిరెడ్డి, పార్టీ పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రె డ్డి రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగనమల సమన్వయకర్త సాకే శైలజనాథ్ మాట్లాడుతూ జగనన్న పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. జగనన్న పుట్టినరోజు ఒక పండుగలా చేసామన్నారు. వైయస్ఆర్సీపీ నాయ కులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలివచ్చి దాదాపు 558 మంది స్వచ్ఛం దంగా రక్తదానం చేశారన్నారు. ఈ సం దర్భంగా నార్పల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్ల ద్వారా మరియు సచివాలయ ద్వారా ఆయన చేసిన సంక్షే మాన్ని మరొకసారి గుర్తు చేస్తూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామ న్నారు. జగనన్న పుట్టినరోజు జరుపుకోవడానికి వేలాదిగా తరలివచ్చిన సింగనమల నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు మరియు అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు. రక్తదానం చేసిన కార్యకర్తలను అభినందించి సర్టిఫికెట్లను అందజేశారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎమ్మెల్యే కందికుంట వెంక టప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని సిమ్మకోట వీధి, చంద్రమోహన్ ప్రాథమిక పాఠశాలలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులకు ఎమ్మెల్యే పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోలియో నిర్మూలన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో చుక్కల దినోత్సవాన్ని నిర్వహిసో ందన్నారు. పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల లోపుగల వయస్సు గల వారికి పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా భాహుద్దీన్, వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, వార్డు కౌన్సిలర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

23న జరిగే హిందూ సమ్మేళనం బైక్ ర్యాలీ జయప్రదం చేయాలి

- కుల సంఘాల సమావేశంలో ఆర్ఎస్ఎస్ నాయకులు విజ్ఞప్తి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో ఈనెల 23వ తేదీ మంగళవారం ఏర్పాటు చేయను న్న హిందూ సమ్మేళనం బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని ఆర్ఎస్ఎస్ ఖండ సంఘచాలక్ వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం శ్రీరాముల పేటలోని హిందూ సమ్మేళనం కార్యాలయంలో పలు కుల సంఘాల నాయ కులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ నాయ కులు మాట్లాడుతూ ఈనెల 27న జరిగే హిందూ సమ్మేళనం విజయవంతం చేయడానికి మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు గాంధీ కట్ట నుండి నంద్యాల రోడ్డు, ఆర్టీసి బస్టాండ్ సర్కిల్ సిబి రోడ్డు మీదుగా రైల్వే ఓవర్ బ్రిడ్జి వరకు వెళ్లి తిరిగి సిబి రోడ్డు మీదుగా అశోక్ పిల్లర్, మెయిన్ బజార్, గాంధీ కట్ట వరకు బైక్ ర్యాలీ రూట్ నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రతి హిందూ గడప నుండి వీరుడు, వీర మహిళ వచ్చి బైక్ ర్యాలీలో పాల్గొని తాడిపత్రి దద్దరిల్లేలా జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే 27వతేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సాయిబాబ గుడి వద్ద హిందూ సమ్మేళనం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి హిందువు పాల్గొని తాడిపత్రి పేరు దద్దరిల్లేలా జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనికరం చిరంజీవులు, పలు కుల సంఘాల నాయకులు, ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు పాల్గొన్నారు.

కులసంఘాలతో హిందూ సమ్మేళనం సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

26 బస్తాల పిడిఎస్ బియ్యం సీజ్

పుట్లూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలోని నారాయణరెడ్డిపల్లి క్రాస్ వద్ద బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. నార్పలకు చెందిన రాగే ఆంజనేయులు, డ్రైవర్ మహేంద్రలు గత వారం రోజుల నుంచి పుట్లూరు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని బొలెరో వాహనంలో ముదిగుబ్బకు తరలిస్తుండగా నారాయణరెడ్డిపల్లి క్రాస్ వద్ద వాహనాన్ని అదుపులోకి తీసుకుని అందులో వున్న 26 బస్తాల బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కళ్యాణదుర్గంలో ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు ఎమ్మెల్యే పేరు చెప్పి రౌడీ పాలన !

36 రోజులు రిలే దీక్షలకూ స్పందన లేదు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ హెచ్చరిక

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 22 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే పేరు ముసుగులో రాజ్యాంగం, కార్మిక చట్టాలు, ప్రజాస్వామ్య హక్కులు బహిరంగంగా ఉల్లంఘించ బడుతున్నాయని సీఐటీయూ అనంతపురం జిల్లా కమిటీ తీవ్రంగా హెచ్చరి స్తోంది. ప్రజా దర్బార్ పేరుతో ప్రజలకు న్యాయం చేయాల్సిన పాలన, నేడు రౌడీ దర్బార్‌గా మారి కార్మికులను భయపెట్టే పాలనగా కొనసాగు తోందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.వి. నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకంలో గత 17 ఏళ్లుగా 900 గ్రామాలకు తాగునీరు అందిస్తూ 670 మంది కార్మికులు 24 గంటలూ శ్రమిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ వేతనాలు నెలల తరబడి ఇవ్వకుండా, అడిగితే దౌర్జన్యాలు, బెదిరింపులు, పోలీసు ఒత్తిళ్లు చేయడం ప్రజాస్వామ్య పాలనకు మచ్చ అని సీఐటీయూ పేర్కొంది. కాంట్రాక్టర్ అడపాల వెంకటరాముడు కార్మికులను 100 రూపాయల బాండ్ పేపర్లపై బలవంతంగా సంతకాలు చేయించి, కేవలం 11,200 రూపాయల వేతనం మాత్రమే ఇస్తామని బెదిరించడం, వేతనం ఎప్పుడు ఇస్తే అప్పుడే స్వీకరించాలంటూ బాండ్ల రూపంలో రాయించు కోవ డం చట్ట విరుద్ధమే కాకుండా మానవ హక్కు లపై బహిరంగ దాడి అని సీఐటీయూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. దీనికి ఎమ్మెల్యే, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అండగా నిలవ డం అత్యంత ప్రమాదకర పరిణామమని హెచ్చరించింది. ఈ అక్రమాలు, దౌర్జన్యాలన్నింటినీ జిల్లా కలెక్టర్, ఎస్పీ గార్ల దృష్టికి తీసుకెళ్లినా, నేటి వరకు ఎలాంటి పరిష్కారం చూపకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొంది.

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర

పేద ప్రజల ఆరాధ్య దైవం మన జగనన్న

- పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు బానిసగా ఉంటాం - వైయస్సార్ సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్

రాప్తాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత ఒక వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంక్షేమానికి చిరునామా అభివృద్ధికి నిలువెత్తు రూపం వైయస్ జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో ప్రతి గ్రామంలో జగనన్న మార్క్ అభివృద్ధి జాడలు నిలువెత్తు సాక్షాలుగా కనబడుతున్నాయి. ప్రతి గ్రామంలో గత ఐదేళ్లలో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, గ్రామ సచివాలయాలు, డిజిటల్ లైబ్రరీలు, నాడు నేడు ద్వారా అభివృద్ధి చెందిన ప్రభుత్వ పాఠశాలలు, నూతన అంగన్వాడి భవనాలు దర్శనమిస్తాయి. ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల సాకారం చేయాలని జగనన్న కాలనీలను ఏర్పాటుచేసి రాష్ట్రంలో లక్షలాదిమందికి ఉచితంగా ఇళ్ల స్థలాలను అందజేసి ఇళ్లను మంజూరు చేసిన ఘనత ఒక్క జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుంది. ఈ 18 నెలల కూటమి ప్రభుత్వ పాలన ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. చంద్రబాబును ఎన్నుకున న్నందుకు ప్రజలు బాధపడుతున్నారు. ప్రజల్లో మార్పు మొదలైంది. మరలా జగనన్న పాలనను ప్రజలు కోరు కుంటున్నారు. అబద్ధపు హామీ లతో మోసపు మాటలతో చంద్ర బాబు అధికారంలోకి వచ్చారు. ప్రజలను నిలు వునా ముంచారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూడా ప్రైవేట్ వ్యక్తులకు దోచి పెట్టేందుకు చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారు. ఉచిత విద్య, వైద్యం, వ్యవసాయం జగనన్న సువరిపా లనకు చిహ్నం జగనన్న పాలన ఒక చరిత్ర ప్రతి కుటుంబానికి అన్ని సంక్షేమ పథకాలు అందజేసిన ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. అనంతరం ఎంపీపీ చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి మండల కన్వీనర్ వెంకటేష్ మండల కన్వీనర్ వెంకటేష్ ఆ యూత్ కన్వీనర్ విశ్వనాథరెడ్డి, ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొ